బైక్‌ల దొంగ అరెస్ట్

మంత్రాలయం: కర్ణాటక రాష్ట్రం మాన్వి తాలుకా, మటమారి గ్రామానికి చెందిన ముల్లా మొయినుద్దీ న్ కొద్ది రోజులుగా మోటార్ సైకిళ్ల చోరీలకు పాల్పడుతుండడంతో అరెస్ట్ చేసినట్లు సీఐ ఎరిసా వలి, మాధవరం ఎస్‌ఐ కిరణ్ బాబు తెలిపారు. ఆది వారం పట్టుబడిన నిందితుడు, స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిళ్లను చూపుతు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మొయినుద్దీన్ బైక్‌లను దొంగతనం చేసి ఇతరులకు అమ్మి జల్సాలు చేసేవాడన్నారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాధవరం చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఆ వ్యక్తి పట్టుబడినట్లు తెలిపారు. నిందితుడిని విచారించి మూడు బైక్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. పోలీసు సిబ్బంది శేఖర్, భాస్కర్, వీరాంజినేయులు, వీరేష్ ఉన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోనిరూరల్: మండలంలోని కడితోట గ్రామం వద్ద ఆదివారం అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పెద్దతుంబళం ఎస్‌ఐ చిన్న పీరయ్య తెలిపారు. వారి నుంచి ఒక బైక్, 960 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు (10 బాక్సులు) స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. విచారణలో నిందితులు విజయ్, సిసింద్రీలు ఆదోని పట్టణానికి చెందిన వారుగా గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు.



SHREE MAHAYOGI LAKSHMAMMA CO-OP. BANK LIMITED, No. 72

(Regd. Under APMACS Act, 1995) RBI Licence No. UBD, AP. 1671P,
email id : ho@avvabank.com. Phone: 08512-252922

Ref. No. SMLC.Bank. ADN 2023-24 AHL-200230041000178 — Date: 09.01.2024 — Regd Post A/d

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం మాత్రమే) రూల్ 8(1)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షను 13 (2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, ఆదోని** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు Ref.No.SMLC.BANK;ADN; 2023-24, తేది:06.11.2023 తేదీ గల డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత **(1) బి.గౌహర్ సల్మా భర్త బి.అబ్దుల్ గఫ్ఫార్ మరియు బి.మహ్మద్ కామ్రాన్ తండ్రి బి.మహ్మద్ అబ్దుల్ గఫ్ఫార్, ఇ.నం. 19/338, ఫరీద్‌సాబ్ వీధి, ఆదోని-518301 మరియు గ్యారంటార్ /ఆస్తి యజమాని (2) బి.మహ్మద్ కామ్రాన్ తండ్రి బి.అబ్దుల్ గఫ్ఫార్, ఫ్లాట్ నెం. జి.-6, ఇ.నం. 21/4/40/జి6, సర్వే నెం. 381 (భాగం), మండిగిరి (గ్రా), ఉమ్మి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, ఆర్టీసీ బస్టాండ్, ఆదోని-518301** వారిని సదరు నోటీసులో తెలిపిన విధంగా **02-11-2023 తేదీ వరకు మొత్తం రూ. 12,71,263.50/- (పన్నెండు లక్షల డెబ్బై ఒక్క వేల రెండు వందల అరవై మూడు రూపాయల యాభై పైసలు మాత్రమే) (03-11-2023 నుండి ఛార్జ్ చేయబడు/ చెల్లించబడు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు)లను** మరియు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరారు. **06-01-2024 నాటికి రూ. 12,43,442.50/- (పన్నెండు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల నలభై రెండు రూపాయల యాభై పైసలు మాత్రమే)** రుణ బకాయి మొత్తంగా ఉంది.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్‌తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **09 జనవరి 2024**న వాస్తవ స్వాధీనం కాకుండా నామమాత్రపు లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా రుణగ్రహీతకు, గ్యారంటర్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎలాంటి వ్యవహారములు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఎలాంటి వ్యవహారములైనా **రూ. 12,43,442.50/- (పన్నెండు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల నలభై రెండు రూపాయల యాభై పైసలు మాత్రమే)** (07-01-2024 నుండి ఛార్జ్ చేయబడు / చెల్లించబడు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు) మొత్తం కొరకు **శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని** వారి ఛార్జికి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీత & గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

షెడ్యూలు-సి: షెడ్యూలు-ఎ (భూమి)

(డాక్యుమెంట్ నెం. 7813/2009 ప్రకారం రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది: 05.12.2009)

UMMI రెసిడెన్సీ పేరున క్రింద అపార్ట్‌మెంట్స్ నిర్మాణం కోసం ఆమోదించబడిన కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లాలో ఆదోని మున్సిపాలిటీ పరిధిలలో ఆదోని టౌన్‌లోని మండిగిరి గ్రామ పరిధిలో సర్వే నం. 381 పైకిలో గల ఎ-0.25 సెంట్ల విస్తీర్ణం గల ఓపెన్ సైట్ **సరిహద్దులు: తూర్పు మరియు పశ్చిమం:** ఆర్.యస్.బసప్ప తండ్రి ఆర్.ఈశ్వర గౌడ్ మరియు ఇతరులకు చెందిన అదే సర్వే నం.లోని మిగతా భూమి (భూమి విక్రయదారులు) **ఉత్తరం:** సర్వే నం. 380లో గల 50 అడుగుల వెడల్పు రోడ్ **దక్షిణం:** సర్వే నం. 367 జిరిగిన భూమి.

షెడ్యూలు-బి (ఫ్లాట్) : కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లాలోని ఆదోని మున్సిపాలిటీ పరిధిలో ఆదోని టౌన్‌లో మండిగిరి గ్రామంలో సర్వే నం. 381 పైకిలో ఖాళీసైట్‌లోని ఎ-0.25 సెంట్లలో గల UMMI రెసిడెన్సీగా పేరున గల రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో షెడ్యూలు-ఎ భూమి అంటే 40 చ.గ. విస్తీర్ణంలో 1/36వ అవిభాజ్య వాటాతో సహా కామన్ ఏరియాతో సహా 1570 చ.అ. విస్తీర్ణం గల UMMI రెసిడెన్సీలోని (గ్రౌండ్‌ఫ్లోర్ అంటే జి6) లో ఫ్లాట్ నం.6 **సరిహద్దులు: తూర్పు:** 6.6 వెడల్పు గల కారిడార్ **పశ్చిమం:** ఖాళీ స్థలం **ఉత్తరం:** ఖాళీ స్థలం **దక్షిణం:** ఖాళీ స్థలం, ఫ్లాట్ నం.5

తేది: 09-01-2024 స్థలం: ఆదోని — సం/- అధీకృత అధికారి

కమనీయం.. గోదాదేవి కల్యాణోత్సవం


గోదాదేవి రంగనాథస్వామి కల్యాణోత్సవం

ఆదోనిఅర్బన్: ఆదోని పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ధనుర్మాసం సందర్భంగా ఆదివారం గోదాదేవి 30 పాశురాలు, విష్ణు సహస్రనామం, లక్ష్మి అష్టోత్తరం, గోవింద నామాలు పారాయణం చేశారు. గోదాదేవి రంగనాథస్వామి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం స్వామి, అమ్మవారి తరపున భక్తులు కూర్చొని సాంప్రదాయబద్ధంగా కల్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జై గోదాదేవి రంగనాథస్వామి నామస్మరణతో నగరేశ్వరస్వామి ఆలయం మార్మోగింది. సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి.టి.ప్రకాష్, వేణుగోపాల్, సభ్యులు టి.జి.రాంప్రసాద్, మహిళా మండలి ప్రెసిడెంట్ ఎం.సరస్వతి, సెక్రటరీ వి.టి.త్రివేణి, ట్రెజరర్ కె.పుష్పలత, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మంత్రాలయం: మండల పరిధిలోని 52 బసాపురంలో రాంపురం రామలింగేశ్వర స్వామి జాతర, సంక్రాంతి పండుగ పురస్కరించుకుని రాంపురం రెడ్డి సోదరుల సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఆదివారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బీమా రెడ్డి ప్రారంభించారు. క్రీడకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడస్ఫూర్తితో ఆడి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఆర్గనైజర్స్ నాగరాజు, హేమంతప్ప, మంజునాథ్, హరి, బీమా, ఉరుకుందు పాల్గొన్నారు.

సీఐను కలిసిన నేత

మంత్రాలయం: మంత్రాలయం సర్కిల్ సీఐగా ఎరిసావలి బాధ్యతలు చేపట్టారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బీమారెడ్డి సీఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, స్వీట్స్ బాక్స్ అందించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో శాంతి భద్రతల పట్ల చర్చించారు. శాంతి భద్రతల విషయంలో సహకారం అందించాలన్నారు. ఎస్‌ఐ వేణుగోపాల్ రాజు ఉన్నారు.

జంగమలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి

ఆదోనిఅర్బన్: ఆదోని డివిజన్ జంగమ సమాజ సేవా సంఘాల సంయుక్త సమావేశం ఆదివారం పట్టణంలోని శ్రీపేట వీరభద్రస్వామి దేవస్థానంలో జరిగింది. జంగమ కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సంఘం గౌరవాధ్యక్షుడు ఎర్రిస్వామి, పరమేశ్వరయ్య, పురుషోత్తం కోరారు. వసంత పంచమి నాడు ఫిబ్రవరి 14న ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించేందుకు సభ్యులందరూ ఆమోదించారు. మార్చి నెలలో రేణుక జయంతి కార్యక్రమం నిర్వహణ గురించి చర్చించారు. సభ్యులు నాగరత్నమ్మ, కళ్యాణి, లోకేష్, రమేష్, జగదీష్‌స్వామి, విరుపాక్షిస్వామి, వీరేష్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ శ్రేణుల సంఘీభావ యాత్ర

ఆదోనిరూరల్: కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ మణిపూర్ నుంచి ముంబై వరకు చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు సంఘీభావంగా ఆదివారం ఆదోనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యాత్ర చేపట్టారు. ఆదోని కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దేవిశెట్టి ప్రకాష్, జిల్లా మైనారిటీశాఖ అధ్యక్షుడు ఎంఎం నూర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు లేని యువత కోసం, అప్పులపాలైన రైతుల కోసం, సరైన వైద్యం, ఉపాధి కోసం న్యాయ యాత్ర చేపట్టినట్లు వివరించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఈ యాత్ర 15 రాష్ట్రాలు, 110 జిల్లాలు, 6,700 కి.మీ పాటు 66 రోజులు కొనసాగుతుందన్నారు. మార్చి 20న ముంబైలో ముగుస్తుందన్నారు. నాయకులు బి.తాయన్న, మహ్మద్‌బేగ్, బి.రఫిక్‌అహ్మద్, కుప్పగల్ తదితరులు పాల్గొన్నారు.















విజేత బైచిగేరి జట్టు

ఆదోని సెంట్రల్: ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన ఆడుదాం -ఆంధ్ర క్రికెట్ పోటీల్లో మండలం నుంచి 34 జట్లు పాల్గొన్నాయి. రసవత్తరంగా సాగిన పోటీల్లో ఫైనల్‌లో నారాయణపురం జట్టుపై బైచిగేరి జట్టు విజేతగా నిలిచింది. డీఎల్‌డీఓ నాగేశ్వరరావు, ఎంపీడీఓ గీతావాణి, ఎంఈఓ శివరాములు విజేతలకు ట్రోఫీ లు అందజేశారు. ఎంఈఓ -2 శ్రీనివాసులు, కో-ఆర్డినేటర్లు ఓబన్న, రామన్న తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఆదోనిఅర్బన్: పట్టణంలోని మైనార్టీ కాలనీలో కంపచెట్ల మధ్య ఆదివా రం పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ తేజమూర్తి తెలిపారు. వారి నుంచి రూ. 53,370 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.



